మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
గురువారం | 22 | అక్టోబర్ | 2026 | పేజీలు : 08



## స్ట్రాంగ్ రూమ్ భద్రతపై కలెక్టర్, ఎస్పీ సంయుక్త పరిశీలన

**శ్రీకాకుళం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ , జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి సంయుక్తంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, నిరంతర నిఘా వంటి అంశాలను సమీక్షించారు. ఎన్నికల సామగ్రి భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ నిర్దేశిత నిబంధనల ప్రకారం పటిష్టమైన భద్రత కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి

### 24 గంటల సీసీటీవీ నిఘా తప్పనిసరి : జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల రెండో సాధారణ ఎన్నికలు-2026లో పోలైన బ్యాలెట్ బాక్సులను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా బ్యాలెట్ బాక్సుల రవాణా, భద్రపరిచే ప్రక్రియ, భద్రత, నిరంతర పర్యవేక్షణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులతో పాటు ప్రిసైడింగ్ అధికారి డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంట్‌ను నిర్దేశించిన వాహనాలు, మార్గాల ద్వారా పోలీసు భద్రత నడుమ రిసెప్షన్


2వ పేజీలో

కేంద్రాలకు తరలించాలని సూచించారు. అభ్యర్థులు లేదా వారి పోలింగ్ ఏజెంట్లు ఈ వాహనాలను అనుసరించేందుకు అనుమతించాలని స్పష్టం చేశారు. ప్రతినిధుల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని చెప్పారు. రెండు తాళాల విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద రెండు అంచెల భద్రతను ఏర్పాటు చేయాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ లోపల, ప్రవేశ ద్వారం వద్ద, పరిసర ప్రాంతాల్లో 24 గంటల పాటు నిరంతర సీసీటీవీ నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌కు 100 మీటర్ల పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సీసీటీవీ దృశ్యాలను వీక్షించేలా

# ఎన్నికలంటేనే గొడ్డలి పార్టీకి గుబులు.. కేసులతో అడ్డుకునే కుట్రలు!

- అభివృద్ధికి అడ్డంకులు.. ఎన్నికల వేళ అలజడులు
- న్యాయస్థానాలను ఆశ్రయిస్తూ ఎన్నికల ప్రక్రియకు ఆటంకాలు సృష్టించే ప్రయత్నాలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**అమరావతి/ విశాఖపట్నం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం లేకే గొడ్డలి పార్టీ కేసులు, వివాదాలతో ఎన్నికల ప్రక్రియను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులడు పల్లా శ్రీనివాస రావు మండిపడ్డారు. ఒకవైపు క్షేత్రస్థాయి లో ఉ ద్రిక్తతలు సృష్టిస్తూ, మరోవైపు అదే ఘటనలను


2వ పేజీలో

# ఎన్నికల నిర్వహణలో భద్రతపై దృష్టి పెట్టాలి : ఎస్సై లక్ష్మీనారాయణ



**చీడికాడ , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** ఎన్నికల నిర్వహణలో బందోబస్తు ఏర్పాట్లపై చీడికాడ ఎస్సై లక్ష్మీనారాయణసిబ్బందికి పలు సూచనలు చేశారు. చీడికాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కు ముందు సిబ్బందినిబందోబస్తుకు నియమించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చట్టపరంగావ్యవహరించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన చర్యలుతీసుకోవాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు భద్రతపై దృష్టి సారించాలని,వివాదాలకు అల్లర్లకు కారకులు అయ్యే వారిపై నిఘా పెంచాలని, నామినేషన్లువేసే వారికి ఎంతమందికి అధికారులు అనుమతులు ఇస్తారో వారినేఅనుమతించాలి తప్ప ఇతరులను అనుమతించరాదని, పోలింగ్ కేంద్రాలునామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద ప్రశాంతంగా ఉండేలా చూడాలని సిబ్బందికిసూచించారు.

# స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి

ఒకటి తరువాయి

స్క్రీన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. స్ట్రాంగ్ రూమ్‌ను తెరిచే, మూసివేసే ప్రతి సందర్భంలో అభ్యర్థులు లేదా వారి ప్రతినిధుల సమక్షం ఉండేలా చూడటంతో పాటు, ఈ ప్రక్రియను వీడియో చిత్రీకరించాలన్నారు. లెక్కింపు రోజున ప్రతినిధుల సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్‌ను తెరవాలని చెప్పారు. రిటర్నింగ్ అధికారి/ఎన్నికల అధికారి స్ట్రాంగ్ రూమ్ ప్రాంగణాన్ని, భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేసి లాగ్‌బుక్, వీడియో రికార్డులను పరిశీలించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు ఎ చేస్తూ, పోలైన బ్యాలెట్ బాక్సులకు పూర్తి భద్రత కల్పించాలని, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా స్పష్టం చేశారు.

# దుర్గాపూజలో ఆకట్టుకున్న సంగీత విభావరి



- కళాకారులకు సత్కారం
- భగవద్గీత పోటీల విజేత శ్రీసూర్యకు అభినందనలు

**కమిటీ , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** ప్రగడపుట్టుగ గ్రామంలోని కృష్ణ మండపం వీధిలో మారేడు దుర్గ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బెజ్జిపుట్టుగ గ్రామానికి చెందిన పొందల శ్రీనివాస్ బృందం నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమం అనంతరం భజన బృందంలోని కళాకారులను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అలాగే ఇటీవల ఇచ్ఛాపురం మండలం బూర్జిపాడులో నిర్వహించిన భగవద్గీత పోటీల్లో జూనియర్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించిన ప్రగడపుట్టుగ గ్రామానికి చెందిన సూర్యను కమిటీ సభ్యులు సత్కరించి అభినందించారు. చిన్న వయసులోనే భగవద్గీత పోటీల్లో ప్రతిభ కనబరిచిన సూర్యను ప్రోత్సహించడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# జిల్లాలో మొదటి రోజు 11 మండలాల్లో 72 ఎంపీపీ నామినేషన్లు దాఖలు

**ఏ ఎస్ ఆర్ జిల్లా పాడేరు , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లాలో మొదటి రోజు నామినేషన్ల పర్వం ఉత్సాహంగా ప్రారంభమైంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మండలాల్లో మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ఉత్సాహంగా కొనసాగింది. ఈ నామినేషన్లు మండల రిటర్నింగ్ అధికారి స్వీకరించారు. జిల్లాలోని 11 మండలాల పరిధిలో మొదటి రోజు మొత్తం 72 ఎంపీపీ (మండల పరిషత్ అధ్యక్షులు) నామినేషన్లు దాఖలైనట్లు ఆయా మండల రిటర్నింగ్ అధికారులు వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు . నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేలా పోలీసులు పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు. రాబోయే రెండు రోజుల్లో నామినేషన్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని మండల రిటర్నింగ్ అధికారులు తెలిపాయి. అందుకు తగినట్లుగా ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందన్నారు.

# ఎన్నికలంటేనే గొడ్డలి పార్టీకి గుబులు.. కేసులతో అడ్డుకునే కుట్రలు!

ఒకటి తరువాయి

సాకుగా చూపి ఎన్నికలను నిలిపివేయాలని న్యాయస్థానాలను ఆశ్రయించడం ఆ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజల ఆదరణ కోల్పోయిన వైఎస్ జగన్.. న్యాయస్థానాల ద్వారా ఎన్నికలకు ఆటంకాలు సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎన్నికల ప్రక్రియను అడ్డుకునేందుకు గొడ్డలి పార్టీ బీసీ రిజర్వేషన్లు, ఎస్ఐఆర్ తదితర అంశాలపై న్యాయస్థానాలను ఆశ్రయించిందని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. సుమారు 60 పిటిషన్ల ద్వారా ఎన్నికల ప్రక్రియకు బ్రేకులు వేయాలని ప్రయత్నించిందని విమర్శించారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి మద్దతు పొందాల్సిన పార్టీ.. న్యాయపరమైన వివాదాల ద్వారా ఎన్నికలను నిలువరించాలని చూడటం సమంజసం కాదన్నారు. గౌరవనీయ సుప్రీంకోర్టు పట్ల తెలుగుదేశం పార్టీకి అత్యంత గౌరవం ఉందని, న్యాయస్థానం ఇచ్చే ఆదేశాలకు పార్టీ కట్టుబడి ఉంటుందని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. గడువు పొడిగింపు అంశంపై నిర్ణయం తీసుకోవాల్సింది రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) అని, ఈ విషయంలో తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఆయన పేర్కొన్నారు. న్యాయస్థానాల ఆదేశాలను గౌరవించాల్సిందేనని, వాటిపై అనవసర రాజకీయ వివాదాలు సృష్టించడం తగదని స్పష్టం చేశారు. ఉమ్మడి కడప జిల్లాలో స్థానిక ఎన్నికల ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతాయని ముందుగానే ఊహించామని పల్లా పేర్కొన్నారు. రాజంపేట, ఎర్రగుంట్ల, కడప, రాయచోటి, కమలాపురం, పులివెందుల, ప్రొద్దుటూరు, మైదుకూరు ప్రాంతాల్లో చోటుచేసుకున్న పరిణామాలను ప్రస్తావిస్తూ, ఎన్నికల సమయంలో ఉద్రిక్తతలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని వైసీపీ ముఠా చూస్తోందని ఆరోపించారు. బెంగళూరులో కూర్చొని వ్యూహాలు రచిస్తూ, ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తులను రప్పించి అలజడులు సృష్టిస్తున్నారని విమర్శించారు. క్షేత్రస్థాయిలో ఉద్రిక్తతలకు కారణమవుతూ, అదే ఘటనలను చూపి రాష్ట్రవ్యాప్తంగా విధ్వంసం జరుగుతోందంటూ ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అన్నారు. దశాబ్దాలుగా పులివెందుల సహా పలు ప్రాంతాల్లో గొడ్డలి పార్టీ నేతల ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ టీడీపీ శ్రేణులు పోరాడుతున్నాయని పల్లా తెలిపారు. పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితులు ఏర్పడటం ప్రజాస్వామ్యానికి సానుకూల పరిణామమని పేర్కొన్నారు. రాజకీయంగా పట్టు కోల్పోతున్నామనే ఆందోళనతోనే వైసీపీ ముఠా రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారని విమర్శించారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టే సమయంలోనూ గొడ్డలి పార్టీ అనేక న్యాయపరమైన సవాళ్లు విసిరిందని పల్లా ఆరోపించారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం నియామక ప్రక్రియను పూర్తి చేసి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించిందని తెలిపారు. అమరావతి, పోలవరం సహా రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు అంశాల్లోనూ గొడ్డలి పార్టీ వైఖరి అడ్డంకులు సృష్టించేలా ఉందని విమర్శించారు. అభివృద్ధిని అడ్డుకోవడం, ఎన్నికల ప్రక్రియను నిలువరించేందుకు న్యాయస్థానాలను ఆశ్రయించడం ఆ పార్టీ రాజకీయ వ్యూహంగా మారిందని మండిపడ్డారు. క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్న నాయకులు ఉన్న గొడ్డలి పార్టీ.. ప్రజాస్వామ్యం, న్యాయవ్యవస్థల గురించి మాట్లాడే ముందు తన గతాన్ని ఆత్మపరిశీలన చేసుకోవాలని పల్లా హితవు పలికారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులు చట్టపరమైన ప్రక్రియను ఎదుర్కొని ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో గొడ్డలి పార్టీకి ప్రజలు కేవలం 11 స్థానాలే కట్టబెట్టడం ఆ పార్టీ పాలనపై ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించిందని అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే వైసీపీ ముఠా దౌర్జన్యాలను ఎదుర్కోవాలని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం కల్పిస్తూ, స్థానిక ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల తీర్పును అడ్డుకోలేరని, ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్యబద్ధంగా సాగాల్సిందేనని ఆయన పేర్కొన్నారు.

# జెడ్పీటీసీ స్థానాలకు మొదటి రోజు మూడు నామినేషన్లు

## పరిషత్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసీ జి. విద్యాధరికి నామినేషన్ పత్రాల సమర్పణ

**విశాఖపట్నం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లాలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో భాగంగా మొదటి రోజు బుధవారం జెడ్పీటీసీ స్థానాలకు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరికి అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. పద్మనాభం జెడ్పీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీకి చెందిన కాళ్ల పద్మ, కాళ్ల సత్యవతి నామినేషన్లు దాఖలు చేయగా, ఆనందపురం జెడ్పీటీసీ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మజ్జి వెంకటరావు నామినేషన్ పత్రాలను సమర్పించారు. దీంతో మొదటి రోజు జెడ్పీటీసీ స్థానాలకు మొత్తం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం అభ్యర్థులు నిర్ణీత గడువులోగా తమ నామినేషన్లను సమర్పించాలని ఎన్నికల అధికారులు సూచించారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారా?

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కిడ్నాప్ చేసి, బెదిరించడం ప్రజాస్వామ్యంపై దాడి : కేకే రాజు

### అభ్యర్థుల స్వేచ్ఛను హరించే కుట్రలను సహించేది లేదు : బాధ్యులను తక్షణమే అరెస్ట్ చేయాలి



**విశాఖపట్నం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం తూర్పు అసెంబ్లీ నియోజకవర్గంలోని 14వ వార్డుకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి రెడ్డి జీవన కిరణ్మయిని కిడ్నాప్ చేసి, బెదిరింపులకు గురిచేసి, నామినేషన్ ఉపసంహరించుకునేలా ఒత్తిడి చేసినట్లు వచ్చిన ఆరోపణలు అత్యంత ఆందోళనకరమని, ప్రజాస్వామ్య వ్యవస్థకే సవాల్ విసిరేలా ఉన్నాయని విశాఖపట్నం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేకే రాజు తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవించాల్సిన రాజకీయ శక్తులు, ప్రత్యర్థి అభ్యర్థులను బెదిరించి, భయపెట్టి, పోటీ నుంచి తప్పుకునేలా చేయాలని చూడటం అత్యంత హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు ప్రజల చేతుల్లో ఉండాలి తప్ప, బెదిరింపులు, కిడ్నాప్‌లు, బలవంతపు చర్యల ద్వారా అభ్యర్థులను నియంత్రించాలనుకోవడం నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష అభ్యర్థుల గొంతు నొక్కాలని చూస్తే ప్రజాస్వామ్యం చూస్తూ ఊరుకోదు. ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు. ఆ హక్కును హరించే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకం దెబ్బతింటుందని కేకే రాజు హెచ్చరించారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని, బాధిత అభ్యర్థి నుంచి పూర్తి వివరాలు సేకరించి నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కిడ్నాప్, బెదిరింపుల ఆరోపణల్లో వాస్తవాలను వెలికితీసి, బాధ్యులెవరైనా సరే రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాధిత అభ్యర్థికి తగిన రక్షణ కల్పించి, ఆమె తన రాజ్యాంగబద్ధమైన హక్కులను స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికలు అంటే ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించే ప్రజాస్వామ్య ప్రక్రియే తప్ప, ప్రత్యర్థులను భయపెట్టి లొంగదీసుకునే వేదిక కాదు. అధికార యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించి, ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా, న్యాయంగా, ప్రశాంతంగా నిర్వహించాల్సిన బాధ్యతను విస్మరించకూడదని కేకే రాజు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, ప్రతిపక్ష అభ్యర్థుల భద్రతను పరిరక్షించేందుకు పోలీసులు, ఎన్నికల అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల మద్దతుతోనే రాజకీయ విజయాలు సాధించాలి తప్ప, బెదిరింపులు, బలవంతపు చర్యలతో కాదని పేర్కొంటూ, ఇలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని కేకే రాజు స్పష్టం చేశారు.

# మొదటి రోజు 12 నామినేషన్లు దాఖలు - ఆర్ఓ మంజులవాణి వెల్లడి

**దేవరాపల్లి , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** స్థానిక సంస్థల ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నామినేషన్ల ప్రక్రియలో మొదటి రోజు 12 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారిణి ఎస్. మంజులవాణి తెలిపారు.ఇందులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి 10 మంది, తెలుగుదేశం పార్టీ నుండి ఒకరు, సీపీఎం నుండి ఒకరు నామినేషన్లు దాఖలు చేశారని ఆమె పేర్కొన్నారు.గ్రామాల వారీగా పరిశీలిస్తే కాశీపురం - 3, ఏ.కొత్తపల్లి - 3, కొత్తపెంట - 3, ఎం.అలమండ (వైసీపీ) -1 , ఎం.అలమండ (టీడీపీ) - 1, చింతలపూడి (సీపీఎం) - 1 చొప్పున నామినేషన్లు నమోదయ్యాయని ఆర్ఓ తెలిపారు.ఆర్ఓ వెల్లడించిన అదనపు వివరాలు నామినేషన్ల స్వీకరణ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంతంగా జరిగిందని, ఎలాంటి అభ్యంతరాలు రాలేదని తెలిపారు.అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్లు, పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, పరిశీలన తేదీన అర్హతలను ప్రకటిస్తామని చెప్పారు.నామినేషన్ కేంద్రం వద్ద ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, అభ్యర్థి వెంట ఇద్దరికి మాత్రమే అనుమతి ఇస్తున్నామని స్పష్టం చేశారు.రెండవ రోజు నామినేషన్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, అందుకు తగ్గట్టుగా సిబ్బందిని సిద్ధంగా ఉంచామని ఆర్ఓ మంజులవాణి తెలిపారు.



# ఒరిస్సా మంత్రి కవిటి రాక



**కవిటి , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** ఒరిస్సా గ నుల శాఖామంత్రి బి భూతి భూషణ్ కవిటి సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రసిద్ధిగాంచిన కవిటి చింతామణి అమ్మవారిని దర్శించుకుని అనంతరం స్థానిక నేత బెందలం చిట్టిబాబునివాసం చేరుకొని స్నేహపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా చిట్టిబాబు దంపతులు మంత్రిని ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలోకవిటి ఉషోదయ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఆ రంగి కృష్ణారావు. బెందలం చక్రధర్ మాజీ జడ్పిటిసి రమేష్.. సురేష్. వెంకటేశ్వ రావు. జయరాము. బెందలం వేణు. తదితరులు పాల్గొన్నారు

## 44 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ముగింపు

### సమయం సాయంత్రం 5 గంటల నుంచి 3 గంటలకు మార్పు

**అల్లూరి సీతారామరాజు జిల్లా , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో 2026 నవంబర్ 3వ తేదీన జరగనున్న పోలింగ్‌కు సంబంధించి, పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాల్లో 44 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ ముగింపు సమయాన్ని సాయంత్రం 5 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు మారుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ నంబర్ 1085/రాజుజ-దీ1/2026-2, తేదీ 20.10.2026 ప్రకారం ఈ మార్పు అమలులోకి వస్తుంది. జిల్లాలోని మారుమూల, అంతర్గత ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడంలో ఎదురవుతున్న ఇబ్బందులు, కొండ ప్రాంతాలు, సుదూర ప్రయాణాలు, పరిమిత రవాణా సౌకర్యాలు, ఎన్నికల భద్రతా ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి చేసిన అభ్యర్థన మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది.

**మండలాల వారీగా పోలింగ్ కేంద్రాల వివరాలు:**

అరకు లోయ - 3 పోలింగ్ కేంద్రాలు , అనంతగిరి - 4 పోలింగ్ కేంద్రాలు, ముంచంగిపుట్టు - 7 పోలింగ్ కేంద్రాలు, పెదబయలు - 6 పోలింగ్ కేంద్రాలు, హుకుంపేట - 2 పోలింగ్ కేంద్రాలు, జి. మాడుగుల - 4 పోలింగ్ కేంద్రాలు, చింతపల్లి - 2 పోలింగ్ కేంద్రాలు, జి.కె. వీధి - 7 పోలింగ్ కేంద్రాలు, కొయ్యూరు - 8 పోలింగ్ కేంద్రాలు, పాడేరు - 1 పోలింగ్ కేంద్రం, మొత్తం: 10 మండలాల్లో 44 పోలింగ్ కేంద్రాలు. ముఖ్యంగా గమనించాల్సిన విషయం: పై 44 పోలింగ్ కేంద్రాల్లో మాత్రమే పోలింగ్ ముగింపు సమయం సాయంత్రం 5 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు మార్చబడింది. ఈ మార్పు 2026 నవంబర్ 4వ తేదీన అవసరమైతే నిర్వహించే రీపోలింగ్‌కు కూడా వర్తిస్తుంది. ఈ సమయ మార్పుపై సంబంధిత ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి, ఓటర్లకు మరియు పోటీలో ఉన్న అభ్యర్థులకు సమాచారం అందించాలని జిల్లా యంత్రాంగానికి రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించింది. కావున సంబంధిత పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లు ఈ మార్పును గమనించి, తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మధ్యాహ్నం 3 గంటలలోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని కోరడమైనది.

# మాతృ మరణాల పై డిస్ట్రిక్ట్ మెటర్నిటీ డెత్ సర్వేలేన్స్ మరియు రెస్పాన్స్ కమిటీ సమీక్షా సమావేశం




**విశాఖపట్నం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** ఈ రోజు అనగా తేది. 21.10.2026 గౌరవ ఎం.అభిషిక్త్ కిషోర్, జిల్లా కలెక్టర్, విశాఖపట్నం వారి అధ్యక్షతన డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి అధ్వర్యంలో కలెక్టర్ వారి సమావేశ మందిరంలో మాతృ మరణాల పై డిస్ట్రిక్ట్ మెటర్నిటీ డెత్ సర్వేలేన్స్ మరియు రెస్పాన్స్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వారు మాట్లాడుతూ జనవరి 2026 నుండి జూన్ 2026 వరకు జరిగిన 6 మాతృ మరణాలు, జనవరి లో న్యూ గాజువాక పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో 1 మాతృ మరణం, భవాని గార్డెన్స్ పట్టణ ఆరోగ్యకేంద్ర పరిధిలో 1 మాతృ మరణం, పి.ఎం.పాలెం పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో 1 మాతృ మరణం, మార్చి నెలలో గాజువాక ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 1 మాతృ మరణం, జూన్ నెలలో బాలాజీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో 1 మాతృ మరియు సొంట్యాం ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 1 మాతృ మరణం పై సమీక్ష నిర్వహించారు. హైరిస్క్ గర్భిణీల డేటా తీసుకుని వాట్సాప్ గ్రూప్ లోనే కాకుండా కేసు హిస్టరీ మొత్తం తీసుకుని ప్రైవేటు హాస్పిటల్ ద్వారా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి తెలియచేయాలి. ఈ మాతృమరణాలు సంభవించిన ప్రాంతాలలో గల ఏ.ఎన్.ఎం లందరికి ఇది ప్రధమ తప్పుగా భావించి రెండోసారి మాతృ మరణం సంభవిస్తే ఉద్యోగం నుండి తొలగించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికీ ఆదేశించారు. అధిక రక్తపోటు గల కేసు లను గుర్తించి ముందుగా వారికీ డాక్టర్ యొక్క సేవలు అందించాలని వారికీ డయాగ్నోసిస్ అయ్యే ఖర్చులను రెడ్ క్రాస్ కేంద్రానికి గాని లేదా సి.ఎస్.ఆర్.నిధుల నుండి గాని అందించాలని మరియు గర్భిణీల విభాగంనకు టోల్ ఫ్రీ నెంబర్ ఒకటి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం లో ఏర్పాటు చేసి అది ప్రైవేటు హాస్పిటల్స్ వారికీ తెలియచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి ఆదేశించారు. కేసు లను ప్రైవేటు హాస్పిటల్స్ కన్నా కె.జి.హెచ్.కు రిఫర్ చేయాలని మెడికల్ అధికారులకు, ఏ.ఎన్.ఎం.లకు ఆదేశించారు. ఇది అంతయు ఏ గర్భిణీ మరణించకూడదని జిల్లా కలెక్టర్ వారు ప్రత్యేకంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికీ, సిబ్బందికి ఆదేశించారు. డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మాట్లాడుతూ మాతృమరణాలు ఇకముందు సంభవించకుండా చూసుకోవాల్సిన భాద్యత సంబందిత ఆరోగ్య కేంద్రం యొక్క మెడికల్ అధికారి పై ఆధారపడి ఉంటుందని మరియు సంబందిత సాచివీ సమయానికి గర్భిణీ స్త్రీ కి అవసరమైన సేవలను గుర్తించి అందజేయాలని తెలియచేశారు. ఇకముందు మాతృమరణాలు జరిగితే చర్యలు తీసుకోబడతాయని, హై రిస్క్ గర్భిణీ లు ప్రసవానికి వచ్చినప్పుడు కాలయాపన చేయకుండా KGH కు గాని VGH కు గాని రిఫర్ చేయాలని ఆ విధంగా సురక్షిత కాన్పు జరిగేలా చూడాలని సూచించారు. సాచివీ, ఆశా కార్యకర్తలు ఆడపిల్లలకు కౌమారదశ నుండి జరిగే మార్పులపై అవగాహన కల్పించాలని, గర్భిణీ స్త్రీలకు గర్భాధారణ నుండి అవగాహన కల్పించాలని సూచించారు. హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి వారికి సమయానికి టీకాలు, పోషకాహారం మొ" ఆరోగ్య సేవలను అందేటట్లు చూడాలని తెలియచేశారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలకు బర్త్ ప్లానింగ్ సక్రమంగా చేయాలని మరియు ఆయా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య స్థితి పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డా.నరేంద్ర సింగ్, DCHS, APVVP, డా.లూసి, డి.ఐ.ఒ., డా.ఉషాప్రసాద్, సూపరింటెండెంట్, VGH, డా.శైలజ, గైనకాలజిస్ట్, HOD, KGH, డా.ఆర్.జనార్ధన్, జనరల్ మెడిసిన్, KGH, డా.గణేష్, అనస్థీసియా, కె.జి.హెచ్. డా.బి.ఉమావతి, డి.పి.ఎం.ఒ, బి.నాగేశ్వర రావు, డెమో, డా.ఎన్.వి.సమత, విమెన్ హెల్త్ ఆఫీసర్, డా.కె..అప్పారావు, ఎన్టీఆర్ వైద్య సేవ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, డా.వై.డి.కళ్యాణి, మెడికల్ ఆఫీసర్, మరియు ప్రాధమిక/పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీటీసీ ఎన్నికల్లో అల్లర్లు జరగకుండా పటిష్ట బందోబస్తు : ఎస్సై లక్ష్మీనారాయణ

**చీడికాడ , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** చీడికాడ మండలంలో ఎంపీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని భద్రతా చర్యలు చేపట్టిందని ఎస్సై బి లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సరైన తీసుకుంటు న్నామన్నారు..30 (2) పోలీస్ అక్టు మరియు 163 బి ఎన్ ఎస్ ఎస్( 144 సిఆర్పిఎస్) నిబందన అమలు లో యున్నది, ఎన్నికల సమయంలో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా, శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది.ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించడం, ఓటర్లను ప్రలోభపెట్టడం, మద్యం లేదా ఇతర



వస్తువులను పంపిణీ చేయడం, బెదిరింపులకు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడరాదు .ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందితో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా మరియు వాహన తనిఖీలు నిర్వహించబడుతున్నాయి. ప్రజలు ఎన్నికల సమయంలో ఎటువంటి పుకార్లను నమ్మకుండా, సోషల్ మీడియాలో ధృవీకరణ లేని సమాచారాన్ని ప్రచారం చేయకుండా సహకరించాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి. ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.

## ప్రతిరోజూ 2 అంజీర్ పండ్లను తింటే ఏమవుతుందో తెలుసా ?



అంజీర్ పండ్లు వీటిని తీసుకోవడం వల్ల మన శరీరానికి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటిని రోజూ రాత్రి పడుకునే ముందు నానబెట్టి ఉదయం తీసుకోవడం వల్ల దీన్ని లాభాలు డబుల్ అవుతాయి. అంజీర్ పండ్లు వీటిని తీసుకోవడం వల్ల మన శరీరానికి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటిని రోజూ రాత్రి పడుకునే ముందు నానబెట్టి ఉదయం తీసుకోవడం వల్ల దీన్ని లాభాలు డబుల్ అవుతాయి. అంజీర్ పండు ప్రతిరోజూ ఓ రెండు తీసుకోవడం వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకుందాం. అంజీర్‌లో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో కరిగే కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. అంజీర్ జీర్ణ ఆరోగ్యానికి మంచిది వీటిని మన డైట్లో చేర్చుకుని తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య అనేది ఉండదు. అంతేకాదు ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సహాయప డుతుంది. అంజీర్‌లో ఎన్నో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. విటమిన్ కే, ఏ, పొటాషియం, కాల్షియం, మెగ్నీషి యం, ఐరన్ ఉండటం వల్ల ఇవి మన శరీర పనితీరుకు ఎంతో ఆరోగ్యకరం. అంజీర్ పండులో పొటాషియం కూడా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇందులోని ఖనిజాలు గుండె ఆరోగ్యాన్ని నిర్వహిస్తాయి. ముఖ్యంగా అంజీర్‌లో ఫైబర్ అధిక మోతాదులో ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. గుండె సంబంధిత సమస్యలు రాకుండా చెక్ పెడతాయి. అంజీర్‌లో పాలీఫెనల్స్, ఫ్లెవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్ సమస్య రాకుండా మన శరీరాన్ని కాపాడతాయి. అంతేకాదు అంజీర్ పండ్లను తరచూ తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దూరంగా ఉండొచ్చు. అంజీర్ పండులో ఫైబర్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది మన కడుపును ఎక్కువ సమయంపాటు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. దీంతో మనం క్యాలరీలు తక్కువగా తీసుకున్నట్లవుతుంది. అంజీర్‌లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ అధిక మోతాదులో ఉంటుంది. ఇది మన ఎముక ఆరోగ్యానికి మంచిది. ఆస్టియోపోరోసిస్ రాకుండా మన ఎముకలను అంజీర్ పండు కాపాడుతుంది. అంజీర్ పండ్లను మీ పిల్లలకు కూడా ఇవ్వండి వారి ఎముకలు దృఢంగా మారతాయి. డయాబెటిస్ ఉన్నవారికి తీయగా ఏదైనా తినాలనిపిస్తుంది. అటువంటి పరిస్థితుల్లో అంజీర్ పండును తినవచ్చు. ఈ పండు రుచి తింటే తీయగా ఉంటుంది. కానీ, మన రక్తంలో చక్కెర స్థాయిలను హఠాత్తుగా పెంచవు. డయాబెటిస్ వారు కూడా ఈ పండును డాక్టర్ సలహా మేరకు తీసుకోవచ్చు

# అభ్యర్థులకు బీఫారం లు అందజేసిన గంటా





**భీమునిపట్నం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** భీమిలి జోన్ పరిధిలోని 5 వార్డులకు అభ్యర్థులను ఖరారు చేశారు. 1, 2, 3, 4, వార్డులకు టిడిపి అభ్యర్థులకు 5 వ వార్డు ను జనసేన కు కేటాయించారు. 1 నుండి 4 వార్డులకు తెలుగుదేశం కార్పొరేటర్ అభ్యర్థులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీ క్యాంప్ ఆఫీసులో బుధవారం బీఫాం లను అందజేశారు. ఆయా వార్డుల్లోని నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రతి వార్డును మంచి మెజారిటీతో గెలుచుకుని రావాలని చెప్పారు. భీమిలి జోన్ జీవీఎంసీ వార్డు అభ్యర్థులు 1 వార్డు నుండి ఇప్పాక వరలక్ష్మి (టిడిపి), 2 వార్డు నుండి గరే సదానంద (టిడిపి), 3 వార్డు నుండి గాడు చిన్ని కుమారి లక్ష్మి (టిడిపి), 4 వార్డు నుండి పాసి సుస్మిత (టిడిపి), 5 వార్డు నుండి చోడిపిల్లి గాయత్రి (జనసేన) ఎన్నికల బరిలో నిలిచారు. వీరు కాకుండా 5 వార్డులకు కూటమి తరపున నామినేషన్లు వేసిన అభ్యర్థులు బుధవారం తమ నామినేషన్ల ఉపసంహరణ సందర్బంగా తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు.





## ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దు : జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్



**అనకాపల్లి , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** ఎన్నికల నిర్వహణలో అధికారులు అత్యంత అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, జిల్లా స్థాయి అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో త్వరలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ, పురపాలక, పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు యంత్రాంగం సన్నద్ధం కావాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో గత ఘటనలు, కేసుల వివరాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎస్హెచ్ఓలు, తహసీల్దార్ల నుంచి సేకరించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. మార్గ, మండల పటాల ఆధారంగా సున్నిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ కాలనీల ఓటర్లను ఎవరైనా భయభ్రాంతులకు గురిచేసినా, ఓటు హక్కు వినియోగించుకోకుండా అడ్డుకున్నా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం లేదా బెదిరించడం భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 171 ప్రకారం తీవ్ర నేరమని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకురాలు పూర్ణిమ దేవి పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలను వాటి తీవ్రత ఆధారంగా విభజించి, ఆ వివరాలను నిర్దేశిత ప్రొఫార్మా-1 ద్వారా ముందస్తుగా సమర్పించాలని నిర్దేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని, ఎస్ఈసీఎంఎస్ మొబైల్ యాప్ ద్వారా సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేయాలని సూచించారు. ఓటర్లు రాని ప్రాంతాలపై ప్రత్యేక నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు గ్రామ రెవెన్యూ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## తొలిరోజు కూటమి నేతల నామినేషన్లు..జనసేన ఒకటి టీడీపి 2



**చీడికాడ , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వం నిర్వహించనున్న ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో తొలిరోజు చీడికాడ మండలంలో మూడు నామినేషన్ లు దాఖలు అయ్యాయి. చీడికాడ మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలకు గాను కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులు తొలిరోజు నామినేషన్లు వేశారు. వైసిపి బలపరిచిన అభ్యర్థులు తొలిరోజు నామినేషన్ వేయలేదు. చీడికాడ మండలంలోని బైలపూడి నుండి జనసేన తరపున జీవీ మూర్తి ఎంపీటీసీగా నామినేషన్ వేయగా, చుక్కపల్లి, జైతవరం స్థానాల నుంచి తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. చీడికాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేసేందుకు ఏర్పాటు చేయగా సంఘటనా స్థలంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు గొడవలు అల్లర్లు జరగకుండా చీడికాడ ఎస్సై లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మొదటి రోజు ఎంపిటిసి స్థానాలకు మూడు నామినేషన్లు

**భీమునిపట్నం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి మొదటి రోజు బుధవారం 3 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి. రమేష్ నాయుడు తెలియచేసారు.

దాకమర్రి పంచాయితీ నుండి వైసిపీ అభ్యర్థిగా చెల్లూరి సూరమ్మ, టి. నగర పాలెం పంచాయతీ నుండి జనసేన పార్టీ అభ్యర్దులుగా రాజగిరి సురేష్ కుమార్, రాజగిరి రామ తమ నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం రెండవ రోజు నామినేషన్లు పెరిగే అవకాశం ఉంది.

## శ్రీవారి నిత్య అన్నప్రసాదం ట్రస్ట్‌కు 1,00,116/- విరాళం అందజేత

**విశాఖపట్నం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** ఎం.వి.పి. కాలనీ (సెక్టార్-6, MIG 1A-10) నివాసితులు, లైన శ్రీమతి సి. ప్రియాంక మరియు శ్రీ కె. శ్రీహర్ష రెడ్డి దంపతులు స్వామివారి నిత్య అన్నప్రసాదం ట్రస్ట్‌కు ?1,00,116/- (అక్షరాలా ఒక లక్ష నూట పదహారు రూపాయలు) విరాళాన్ని చెక్కు (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చెక్ నెం: 211774) రూపంలో అందజేశారు. ఈ చెక్కును ఆలయ పర్యవేక్షణ అధికారి కరోతి సూర్యనారాయణ కి దాతలు స్వయంగా అందజేశారు. అనంతరం దాతలకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు శేష వస్త్రంతో దాతలను సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# వృద్ధురాలిని హత్య చేసి బంగారు గొలుసు దొంగిలించిన కేసును ఛేదించిన కంచరపాలెం క్రైమ్ పోలీసులు

## నిందితుడి అరెస్ట్, నగదు మరియు ద్విచక్ర వాహనం స్వాధీనం

**విశాఖపట్నం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ):** విశాఖపట్నం సిటీ పరిధిలోని కంచరపాలెం క్రైమ్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 328/2026, సెక్షన్లు 103(1), 305(ఖ) దీమీా కేసులో, ఒక వృద్ధురాలిని హత్య చేసి ఆమె మెడలోని బంగారు ఆభరణాలను దొంగిలించిన కేసును కంచరపాలెం క్రైమ్ పోలీసులు ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేశారు. తే. 17.10.2026 దిన పి ఆర్ గార్డెన్స్ ఏరియాలో ఒక ఇంట్లో మృతదేహం నుండి దుర్వాసన వస్తుందని ఆమె బంధువులు గుర్తించి కంచరపాలెం పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా, మొదట కంచరపాలెం పోలీస్ వారు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దర్యాప్తులో భాగంగా మరియు సాక్షుల కథనం ప్రకారం మృతురాలు దాసరి బాల తెరేష్ ఏ లాలం శ్రీదేవి ది హత్యగా నిర్ధారణ అయింది. ఈ కేసును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నగర పోలీస్ కమిషనర్ ఀ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా. శంఖబ్రత బాగ్చి, మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్) కె. లతా మాధురి, , అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్) రమ్య ఆదేశాల మేరకు, ఏసీపీ (క్రైమ్) ఎ. వెంకటరావు పర్యవేక్షణలో, ఇంచార్జ్ వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాసు గారి




ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి విస్తృత దర్యాప్తు చేపట్టారు.

**నిందితుడి అరెస్ట్ మరియు స్వాధీనం:**

ఈ కేసు దర్యాప్తులో భాగంగా అనుమానితుడిపై నిఘా ఉంచి 21.10.2026వ తేదీన వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, పోలీసులను చూసి తప్పించుకోవడానికి ప్రయత్నించిన నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరానికి సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చాయి.

**కేసు వివరాలు:**

కంచరపాలెం పరిధిలో నివాసం ఉంటున్న సుమారు 75 సంవత్సరాల వయస్సు గల వృద్ధురాలు తన ఇంటిలో ఒంటరిగా నివసిస్తుండేది. ఆమె మెడలో బంగారు ఆభరణాలు ఉండటాన్ని గమనించిన నిందితుడు దుంపా పాల్గుణ రావు ఏ పాలు, తనపై ఉన్న అప్పుల భారాన్ని తగ్గించుకోవాలనే దురుద్దేశంతో ఆమెను చంపి బంగారు ఆభరణాలను దొంగిలించాలని పథకం రచించాడు. పథకంలో భాగంగా, తే. 14.10.2026వ తేదీ సాయంత్రం సుమారు 7.00 గంటల సమయంలో, నీళ్లు కావాలని అడిగే నెపంతో వృద్ధురాలి ఇంటిలోకి ప్రవేశించి, ఆమెను ఊపిరాడకుండా చేసి, అనంతరం గొంతు నులిమి హత్య చేశాడు. ఆ తరువాత ఆమె మెడలో ఉన్న రెండు పేటల బంగారు తాడును దొంగిలించి పరారయ్యాడు. దొంగిలించిన బంగారు ఆభరణాలను 15.10.2026 వ తేదీన ద్వారకానగర్‌లోని ముత్తూట్ గోల్డ్ పాయింట్‌లో విక్రయించి, అందుకు వచ్చిన డబ్బులో కొంత మొత్తాన్ని అప్పులు చెల్లించడానికి వినియోగించాడు. నిందితుడి వద్ద నుంచి చోరీ సొత్తు విక్రయం ద్వారా మిగిలిన నగదు రూ.21,000/- (రూ.500 నోట్లతో కూడిన 42 నోట్లు) మరియు నేరానికి ఉపయోగించిన పల్సర్ ద్విచక్ర వాహనం (నలుపు, నీలం రంగు), రిజిస్ట్రేషన్ నంబర్ ఏపీ 40 హెచ్ ఆర్ 6563 స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు: దుంపా పాల్గుణ రావు ఏ పాలు, తండ్రి లేట్ దుంప నాగరాజు, వయస్సు 35 సంవత్సరాలు, నివాసం పి ఆర్ గార్డెన్స్, ఎన్ జి ఓ కాలనీ, కంచరపాలెం. (గోపాలపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మేల్ నర్స్ ఆర్డర్ – ఎం ఎన్ ఓ గా విధులు నిర్వహిస్తున్నాడు.) ఈ కేసును త్వరితగతిన ఛేదించిన కంచరపాలెం క్రైమ్ పోలీస్ బృందాన్ని నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, అభినందించారు.

# స్థానిక ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

## విశాఖ సీపీ డా. శంఖబ్రత బాగ్చి




**మధురవాడ / భీమిలి , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ):** జీవీఎంసీ భీమిలి నియోజకవర్గ పరిధిలోని 7 నుండి 11 వార్డుల జీవీఎంసీ కార్పొరేటర్ అభ్యర్థులతో విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్ బుధవారం సాయంత్రం మధురవాడ కొమ్మాది జంక్షన్‌లోని శ్రీ సూర్య ఫంక్షన్ హాల్‌లో ముఖాముఖి సమావేశం నిర్వహిం చారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల కు చెందిన వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికలపై అభ్యర్థులకు పలు ముఖ్య సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.?అభ్యర్థులకు ఏవైనా అత్యవసర సమస్యలు లేదా ఇబ్బందులు తలెత్తితే నేరుగా తనను సంప్రదించవచ్చని తెలిపారు.దినికోసం 7995095799 అత్యవసర సమయాల్లో నేరుగా తనకు ఫోన్ చేయవచ్చని భరోసా కల్పించారు .ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భం గా సీపీ హెచ్చరించారు.డీసీపీ–1 మణికంఠ చందవోలు,నార్త్ సబ్ డివిజన్ ఏసిపి ఎస్ అప్పలరాజు,సీఐ జి బాలకృష్ణ, ఎస్ ఐ లు డి రాము, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికల బరిలో 15 మంది

- 21 మందికి గాను ఆరుగురు నామినేషన్ ల ఉపసంహరణ
- వారు పోను బరిలో నిలిచిన 15 మంది
- తేదేపా నుంచి ముక్కా శ్రావణి, వైకాపా నుంచి వరుదు కల్యాణి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి దేవర నాగ సునంద దేవి, బహుజన సమాజ్ పార్టీ నుంచి కరణం కీర్తన గ్రేస్, భారత చైతన్య యువజన పార్టీ నుంచి నమ్మి భవాని నిలవగా.. మిగిలిన అందరూ స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలిచారు.
- ఇదిలా ఉండగా కాంగ్రెస్ నుంచి నామినేషన్ వేసిన ప్రియాంక దండికి పార్టీ నుంచి బి. ఫార్మ్ రాకపోవటం వల్ల స్వతంత్ర అభ్యర్థినిగా పరిగణన
- ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్ సేల్ లో ఆఫర్లు

**విశాఖపట్నం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ):** పండుగ సీజన్ కొనసాగుతున్న వేళ, ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్ సేల్‌లో ఎలక్ట్రానిక్స్, ఇల్లు మరియు వంటగది వస్తువులు, పర్సనల్ కేర్, ఆహారం, రోజువారీ అవసరాలపై పలు ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. స్మార్ట్‌ఫోన్ అప్‌గ్రేడ్లు, హెడ్‌ఫోన్ల నుంచి వంటగది సామగ్రి, డిన్నర్ సెట్లు, స్నాక్స్ వరకు, పాల్గొంటున్న బ్రాండ్లు మరియు విక్రేతల ఉత్పత్తులపై ఉన్న డీల్స్‌ను అక్టోబర్ 18న సేల్ ముగిసేలోపు చూడవచ్చు. కొత్త టెక్ పరికరం కొనాలనుకుంటున్నా, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులను ఇంటికి ఆహ్వానించేందుకు సిద్ధమవుతున్నా, లేక రోజువారీ అవసరాలను నిల్వ చేసుకోవాలనుకుంటున్నా, పరిశీలించదగిన 10 డీల్స్ ను ఇన్‌స్టామార్ట్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆపిల్ ఐఫోన్ 18 ప్రో, సీఎంఎఫ్ బై నథింగ్ హెడ్ ఫోన్ ప్రో, నింజా క్రిస్పీ 1700 సీ డబ్ల్యూ క్లీన్ క్రిస్ప్ గ్లాస్ హెయిర్ ఫ్రయర్, బర్గనర్ ట్రై ప్రో ట్రై ప్లై స్టెయిన్ లెస్ స్టీల్, రేమండ్ హోమ్ డబల్ బెడ్ షీట్, లా ఓపలా నవో డిన్నర్ సెట్, గివ్వా రోజ్ గోల్డ్ పెండెంట్ విత్ లింక్ చైన్, నింజా బ్లాస్ట్ పోర్టబుల్ బ్లెండర్, ది హోల్ ట్రూత్ అన్ ఫ్లేవర్డ్ వే ప్రోటీన్ కాన్సెంట్రేట్, బిఆర్డో అపే ఎక్స్ ఈ జెడ్ ట్రిమ్మర్ తదితరు ఉత్పత్తులు పై రాయితీలు కొనసాగుతున్నాయి. ఇన్‌స్టామార్ట్‌లో క్యూఐఎం సేల్‌ను చూడండి క్విక్ ఇండియా మూవ్‌మెంట్ సేల్ అక్టోబర్ 18 వరకు కొనసాగుతుంది. ఎలక్ట్రానిక్స్, ఇల్లు మరియు వంటగది, పర్సనల్ కేర్, ఆహారం, ఇతర రోజువారీ అవసరాలపై ఆఫర్లు ఉన్నాయి. స్విగ్గి యాప్‌లోని ఇన్‌స్టామార్ట్ ద్వారా పాల్గొంటున్న బ్రాండ్లు మరియు విక్రేతల ఉత్పత్తులను చూడవచ్చు.

ఏపీలో 100 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నిలిపివేత. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎన్నికల ప్రక్రియ నిలిపివేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు. 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీల్లో నిలిచిన ఎన్నికల ప్రక్రియ. అభ్యర్థుల తుది జాబితా ప్రచురణను ఈ నెల 25 వరకు వాయిదా వేయాలని సుప్రీంకోర్టు ఆదేశం. నామినేషన్లు వేయలేకపోయిన అభ్యర్థుల వినతులు, ఆధారాలను పరిశీలించనున్న ఎన్నికల సంఘం. శాంతిభద్రతల సమస్యల వల్ల నామినేషన్లు వేయలేకపోయిన అభ్యర్థుల అంశంపై నిర్ణయం. కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసు అధికారుల నివేదికల ఆధారంగా రేపు నిర్ణయం తీసుకోనున్న ఎస్ఈసీ. నామినేషన్ల గడువు పొడిగిస్తే కనీసం 48 గంటల సమయం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశం. ఎన్నికల నోటిఫికేషన్‌ను సవరించి గడువు పొడిగించాల్సి ఉంటే చర్యలు తీసుకోనున్న ఎన్నికల సంఘం : **అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :**

# జెడ్.పి.టి.సి. నామినేషన్ కేంద్రం వద్ద భద్రత ఏర్పాట్ల పర్యవేక్షణ

## విజయనగరం జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, ఐపీఎస్




**విజయనగరం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ):** జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల్లో అభ్యర్థుల నామినేషన్ వేసే జిల్లా పరిషత్ ఆఫీసు వద్ద భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఎఆర్ డావెూదర్, ఐపీఎస్ అక్టోబర్ 21న పర్యవేక్షించారు. జిల్లా పరిషత్ ఆఫీసు వద్ద నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న తీరును పరిశీలించి, భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. అక్టోబరు 21 నుండి 23 వరకు నామినేషన్స్ స్వీకరణ జరగనున్నందున, జిల్లా పరిషత్ కేంద్రం వద్ద నామినేషను ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగే విధంగా భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లాఎస్పీ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, ఐపీఎస్ మాట్లాడుతూ జెడ్.పి.టి.సి./ఏం.పి.టి.సి. ఎన్నికలను శాంతియుతంగా, సజావుగా, పారదర్శకంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు అన్ని భద్రత చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సూచించిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎం.సి.సి. )ని అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు నామినేషన్ కేంద్రంలోకి పోటీ చేసే అభ్యర్థితోపాటు ఇతరులను అనుమతించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో విస్తృత తనిఖీలు చేపడుతున్నందున ఎటువంటి ఆధారాలు, పత్రాలు లేకుండా నగదును తమ వెంట తీసుకొని వెళ్లవద్దని, ఆన్లైన్ లావాదేవీలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎక్కువ నగదు లావాదేవీలు జరిపే అనుమానస్పద బ్యాంకు ఖాతాలపై కూడా నిఘా పెట్టామన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రత్యేక దళాలను, స్పెషల్ పార్టీ పోలీసులను నియమించామన్నారు. జిల్లాలో చేపడుతున్న తనిఖీల్లో ఇప్పటి వరకు ఎటువంటి కేసులు నమోదు కాలేదన్నారు. తనిఖీల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు బహుమతులుగా ఇచ్చే క్రికెట్ కిట్స్, ఇతర వస్తువులు, నగదు వంటివి లభించలేదన్నారు. ఉదయం 6గం.ల నుండి రాత్రి 10 గం.ల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాలన్నారు. సహేతుకరమైన కారణాలు లేకుండా రాత్రి 10 గంటల తరువాత పట్టణాల్లోను, గ్రామాల్లో ఎవ్వరూ తిరగ వద్దన్నారు. బి.సి.లు, రౌడీలతోపాటు 17,331 మందిని ఎన్నికల్లో ఎటువంటి అల్లర్లుకు పాల్పడకుండా మంచి ప్రవర్తన కోసం బైండోవరు చేసామన్నారు. రూ.1-3 లక్షల మొత్తానికి వ్యక్తిగత పూచీకత్తుగా సెక్యూరిటీ బాండులను తీసుకోవడం జరిగిందన్నారు. బ్యాంకుల భద్రతకు వినియోగించే తుపాకులను మినహాయించి, మిగిలిన 346 లైసెన్స్ డ్ తుపాకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. జిల్లా ఎస్పీ వెంట విజయనగరం 1వ పట్టణ సీఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణ రావు, ఎస్ఐలు ప్రసన్న కుమార్, శంబాన రవి, భాస్కరరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# టీడీపీలోకి చేరిన మజ్జిపేట వైసీపీ నాయకులు



**భీమునిపట్నం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ):** భీమిలి మండలం మజ్జిపేట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమక్షంలో టీడీపీలో చేరారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మజ్జి వెంకటరావు సహా 100 మందికి పసుపు కండువాలు వేసి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న ప్రగతిని చూసి వైసీపీ నాయకులు అనేక మంది టీడీపీలో చేరడానికి ముందుకు వస్తున్నారని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఏకపక్ష విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారిలో మజ్జి స్వామి నాయుడు, మజ్జి జానకి రావు, కోరాడ అప్పలరాజు, మజ్జి వనజ, ఎన్ని రామారావు, మజ్జి సోమునాయుడు, కాసు బాబు, కాదా రామారావు, యర్రాజీ వెంకటరావు, మజ్జి సూరినాయుడు, యర్రాజీ గౌరీ, నీలాపు అప్పారావు, మీసాల అప్పలరాజు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, సరగడ అప్పారావు, గాడు తాతినాయుడు, వెంకట నారాయణ, గుడ్డాల ఎల్లయ్య, మజ్జి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ మీనన్‌తో కలిసి పని చేస్తున్న పారాచూట్ అడ్వాన్స్‌డ్ గోల్డ్



**విశాఖపట్నం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ):** పారాచూట్ అడ్వాన్స్‌డ్ గోల్డ్ అద్భుతమైన నటీనటుల ఎంపికతో ఒక బ్లాక్ బస్టర్ సృజనాత్మక కలయికను సిద్ధం చేస్తోంది ఈ బ్రాండ్ తన తాజా బ్రాండ్ చిత్రం కోసం సినిమా, సంగీతం, నృత్య రంగాలకు చెందిన దక్షిణ భారతదేశంలోని అత్యంత ప్రముఖులతో ఒక డ్రీమ్ టీమ్‌ను ఒక చోట చేర్చిం ది. ప్రఖ్యాత చిత్రనిర్మాత దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ నేతృత్వంలో, ప్రముఖ కొరియోగ్రాఫర్ బృందా మాస్టర్, ప్రముఖ గాయకుడు సంగీతకారుడు కార్తీక్, ప్రముఖ గీత రచయిత అనంత శ్రీరామ్, బహుముఖ ప్రజ్ఞాశాలి నేపథ్య గాయని శ్వేతా మోహన్‌లతో కలిసి రూపొందిన ఈ ప్రాజెక్ట్, ఒక బ్రాండ్ చిత్రంలా కాకుండా, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఒక సినిమా విడుదల క్రెడిట్స్ లాగా అనిపిస్తుంది. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రేక్షకుల కోసం రూపొందించబడిన ఈ చిత్రం, సినిమా, సంగీతం, నృత్యాల మాయాజాలాన్ని ఒక చోట చేర్చి, మొట్టమొదటిసారిగా ఒక బ్రాండ్ చిత్ర అనుభూతిని సృష్టిస్తుంది. బ్రాండ్ చిత్రం కంటే ఎక్కువగా, పారాచూట్ అడ్వాన్స్‌డ్ గోల్డ్ యొక్క ఈ తాజా చిత్రం ఒక చిన్న తెలుగు సంగీత రూపకంలా సాగుతుంది. ప్రేక్షకులు ఇష్టపడే భావోద్వేగం, సంగీతం, అద్భుతమైన కథనాన్ని ఇది ఒక చోట చేర్చింది. 'మళ్ళీ ఒక చిన్నపిల్లలా అనుభూతి చెందండి' అనే స్ఫూర్తితో రూపొందిన ఈ చిత్రం, నిశ్చింతతో కూడిన ఆనందాన్ని చాటిచెబుతూ, సంగీతం, నృత్యం, స్వీయ వ్యక్తీకరణ ద్వారా మహిళలు తమలోని బాల్యంతో తిరిగి అనుసంధానం అయ్యేలా ప్రోత్సహిస్తుంది. దక్షిణ భారత సినిమాలోని ఎంతో ఆదరణ ఉన్న కథల దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. బృందా మాస్టర్ తనదైన నృత్య దర్శకత్వంతో, బలమైన వైరల్ పొటెన్షియల్ ఉన్న ఒక చిరస్మరణీయమైన హుక్ స్టెప్‌తో ఈ చిత్రాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు. దృశ్యాలకు మరింత శోభను చేకూరుస్తూ, ప్రఖ్యాత గాయకుడు సంగీత దర్శకుడు కార్తీక్ సంగీతం స్వరపరిచారు. ప్రముఖ రచయిత అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. శ్వేతా మోహన్ గాయనిగా వ్యవహరించారు. దక్షిణాదిలోని అత్యంత అభిమానించే కొందరు సృజనాత్మక కళాకారులు చేతులు కలపడంతో, ఈ చిత్రం ఒక వినోదాత్మక చిత్రానికి ఉండాల్సిన అన్ని అంశాలకూ హామీ ఇస్తుందని ఆ సంస్థ ప్రతినిధి మనుష్ తెలిపారు

## విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసులకు నివాళి

**విజయనగరం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ):** :తమ విధినిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన ప్రతిఒక పోలీస్ అమరవీరులకు ఎనలేని కృతజ్ఞతతో నివాళులు అర్పిస్తున్నామని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్బంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు ఈ సందర్బంగా భీశెట్టి మాట్లాడుతూ విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం 154 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ సంవత్సరం ఒక్కరు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు,

# దక్షిణాదికి మొబైల్ సర్వీస్ ఇన్నోవేషన్ హబ్‌ను తీసుకువచ్చిన ష్నైడర్ ఎలక్ట్రిక్




**విశాఖపట్నం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** గ్లోబల్ ఎనర్జీ టెక్నాలజీ లీడర్ అయిన ష్నైడర్ ఎలక్ట్రిక్, దక్షిణాదిలో 'సర్వీసెస్ ఎక్స్‌ప్రెస్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని ద్వారా మొబైల్ సర్వీస్ ఇన్నోవేషన్ హబ్‌ను 120 రోజులకు పైగా 5 రాష్ట్రాలు మరియు 20కి పైగా నగరాలకు తీసుకువెళుతోంది. బెంగళూరులో ప్రారంభమైన ఈ చొరవ, ష్నైడర్ ఎలక్ట్రిక్ సర్వీస్ నైపుణ్యాన్ని మరియు సాంకేతికతలను ఈ ప్రాంతంలోని పారిశ్రామిక మార్కెట్లకు మరింత చేరువ చేస్తుంది. క్లిష్టమైన ఎలక్ట్రికల్ అసెట్ల కోసం ఏఐ-ఆధారిత మానిటరింగ్, కండిషన్ బేస్డ్ మెయింటెనెన్స్ మరియు లైఫ్‌సైకిల్ సొల్యూషన్స్ లైవ్ డెమోలను ఇది ప్రదర్శిస్తుంది. బెంగళూరులో జరిగిన ప్రారంభోత్సవ వేడుకలో ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా, సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్, దామిని చౌదరి మాట్లాడుతూ, "వాస్తవ ప్రపంచ నిర్వహణ వాతావరణంలో మా సేవా సామర్థ్యాలను పరిశ్రమకు మరింత చేరువ చేయడానికి మరియు వాటి ప్రాముఖ్యతను ప్రదర్శించడానికి సర్వీసెస్ ఎక్స్‌ప్రెస్ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది. కండిషన్-బేస్డ్ మెయింటెనెన్స్, డిజిటల్ మానిటరింగ్ మరియు లైఫ్‌సైకిల్ సేవలను ఒకచోట చేర్చడం ద్వారా, క్లిష్టమైన ఎలక్ట్రికల్ అసెట్లను మరింత చురుగ్గా నిర్వహించడం, విశ్వసనీయతను మెరుగుపరచడం మరియు అనుకోని అంతరాయాలను తగ్గించడం ఎలాగో సంస్థలు బాగా అర్థం చేసుకునేలా చేయడమే మా లక్ష్యం" అని అన్నారు. సర్వీసెస్ ఎక్స్‌ప్రెస్ డేటా సెంటర్లు, పరిశ్రమలు, భవనాలు, గ్రిడ్‌లు మరియు ఇతర కీలక విభాగాలకు సంబంధించిన సాంకేతికతలు, పరిష్కారాలు మరియు నైపుణ్యాన్ని ఒకచోట చేర్చుతుంది. అలాగే వినియోగదారులు తమ ఎలక్ట్రికల్ అసెట్లను వాటి జీవితకాలం అంతటా ఎలా నిర్వహించవచ్చు, ఆధునీకరించవచ్చు మరియు ఆప్టిమైజ్ చేసుకోవచ్చో ఇది ప్రదర్శిస్తుంది.

దీని మొబైల్ ఫార్మాట్ ఈ సామర్థ్యాలను నేరుగా పారిశ్రామిక క్లస్టర్లకు తీసుకువెళుతుంది, దీనివల్ల సంస్థలు తమ సేవా నిపుణులతో మమేకమవ్వడానికి మరియు వారి నిర్వహణ వాతావరణంలో అప్లికేషన్లను అన్వేషించడానికి ఒక అవకాశం లభిస్తుంది. దక్షిణాదిలోని కీలకమైన పారిశ్రామిక మార్కెట్లకు ష్నైడర్ ఎలక్ట్రిక్ సేవా సామర్థ్యాలను నేరుగా తీసుకువస్తూ, సర్వీసెస్ ఎక్స్‌ప్రెస్ 120 రోజులకు పైగా 20కి పైగా నగరాలను కవర్ చేస్తూ కర్ణాటక, కేరళ, తెలంగాణ, తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పర్యటించనుంది.

# తీవ్ర మనస్తాపం తో భాజపా జిల్లా కార్యదర్శి కే.సునీత రాజీనామా

**భీమునిపట్నం , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యదర్శి పదవికి భీమిలి ప్రాంతానికి చెందిన కంటుభుక్త సునీత రాజీ నామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి, ఎన్ మధుకర్ జీ కి, పివిఎన్ మాధవ్, రాష్ట్ర అధ్యక్షులు, మట్టా ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్, రెడ్డి పావని, విశాఖ జిల్లా ఇంచార్జ్, పరశురామరాజు, విశాఖ జిల్లా అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ లకు సమర్పించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం లో సునీత మాట్లాడుతూ 2020లో భాజపా తరపున పోటీ చేయడం జరిగిందని, అలాగే ప్రస్తుతం స్థానిక ఎన్నికలకు 2, 3 వ వార్డుల నుంచి భారతీయ జనతా



పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసినా బిసి మహిళ అయిన తన అభ్యర్థిత్వం కోసం కూటమి తరపున పోటీ చేసే అవకాశం కోసం భాజపా పార్టీ ఎటువంటి ప్రయత్నం చేయని కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై విశాఖ జిల్లా కార్యదర్శిగా రాజీనామా చేస్తూ, ఇకనుంచి భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా నాశక్తి మేరకు పార్టీకి నా సేవలు అందిస్తానని తెలియచేసారు.

ఆమె భర్త నియోజకవర్గం మాజీ కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు మాట్లాడుతూ 2020 నుండి నియోజకవర్గం కన్వీనర్ భాద్యతలు నిర్వహిస్తున్న తాను 2025 ఏప్రిల్ నెలలో కుటుంబ కారణాల దృష్ట్యా అమెరికాకు వెళ్లగా ఎటువంటి కారణం చూపించకుండా తనను కన్వీనర్ పదవి నుండి తొలగించడం జరిగిందని, ఈ విషయాన్ని పలుసార్లు రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ దృష్టికి తీసుకువచ్చి నా ఇంతవరకు ఎలాంటి సందన లేదన్నారు. ఇప్పుడు జరుగుతున్నస్థానిక సంస్థల ఎన్నికలలో 2వ వార్డు నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా.నామినేషన్ వేసినా నా అభ్యర్థిత్వం కోసం కూటమి తరపున పోటీ చేసే అవకాశం కోసం పార్టీ ఎటువంటి ప్రయత్నం చేయని కారణంగా తీవ్ర అసంతృప్తి చెందుతు ఇకపై తాము కార్యకర్తగా పార్టీ కి సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

# దేవరాపల్లిలో నామినేషన్లకు ట్రాఫిక్ ఆంక్షలు - వాహనాలకు ఎక్కడెక్కడ బ్రేక్.. పోలీసుల విజ్ఞప్తి



**దేవరాపల్లి , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** దేవరాపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీ నామినేషన్ల దృష్ట్యా పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వాహనాలను నిర్దేశించిన ప్రదేశాల్లోనే ఆపాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.పోలీసుల సూచనలు ఇలా కాశీపురం రోడ్డు వైపు నుంచి వచ్చేవారు దేవరాపల్లి హైస్కూల్ వద్ద తమ వాహనాలను నిలిపివేయాలి.తెనుగుబూడి వైపు నుంచి వచ్చేవారు దేవరాపల్లి ఎలక్ట్రికల్ సబ్-స్టేషన్ వద్ద వాహనాలు ఆపాలి.రైవాడ వైపు నుంచి వచ్చేవారుఒడిచింతల, కల్లాల దగ్గర వాహనాలను పార్క్ చేయాలి.వాహనాలను ఆపిన తర్వాత నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరు వ్యక్తులను మాత్రమే ఎంపీడీఓ కార్యాలయం లోపలికి అనుమతిస్తారని పోలీసులు స్పష్టం చేశారు.నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.డప్పులు, బాణసంచా, భారీ ర్యాలీలకు అనుమతి లేదు.అభ్యర్థులు తమ వాహనాలపై ఎలాంటి రెచ్చగొట్టే నినాదాలు, ఫ్లెక్సీలు ఉంచరాదు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు, పార్టీల కార్యకర్తలు సహకరించాలని పోలీసులు కోరారు.

# ఒకే చోట మూడు మండలాల కౌంటింగ్

## తెనుగుబూడి గురుకుల పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించిన అనకాపల్లి ఆర్డీఓ

**దేవరాపల్లి , అక్టోబర్ 21 ( మనం న్యూస్ ) :** మాడుగుల, కె.కోటపాడు, దేవరాపల్లి మూడు మండలాల ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపును ఒకే చోట నిర్వహించాలని ఎన్నికల అధికారులు నిర్ణయించారు.దీనికోసం తెనుగుబూడిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను కౌంటింగ్ కేంద్రంగా ఎంపిక చేశారు. ఏర్పాట్లను పరిశీలించేందుకు అనకాపల్లి ఆర్డీఓ వై. శ్రీనివాసరావు బుధవారం ఆ పాఠశాలకు వచ్చి విజిట్ చేశారు.ఆర్డీఓ స్వయంగా కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూములు, సీసీ కెమెరాలు, బారికేడ్లు, విద్యుత్ సరఫరా,



తాగునీరు, మీడియా సెంటర్ ఏర్పాట్లను పరిశీలించారు. బ్యాలెట్ బాక్సుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మూడు మండలాల అభ్యర్థుల ఏజెంట్లు ఒకే ప్రాంగణంలో ఉంటారు కాబట్టి శాంతిభద్రతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. పోలీసు బందోబస్తు పకడ్బందీగా ఉంటుంది" అని తెలిపారు.ఆయన వెంట మూడు మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీసు అధికారులు ఉన్నారు.